క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్ర నామ పారాయణం



విష్ణు సహస్రనామ పారాయణంలో పాల్గొన్న భాగవతులు

సరుబుజ్జిలి: త్రిదండి రామానుజీయర్‌స్వామి ఆశీస్సులతో మండలంలోని గోనెపాడు గ్రామంలో విష్ణు సహస్రనామ, శ్రీమద్రామాయణ ప్రవచన కార్యక్రమాలు శనివారం నిర్వహించినట్లు రొట్టవలస రామానందాశ్రమం వ్యవస్థాపకుడు తొత్తడి వెంకటరమణస్వామి తెలిపారు. అఖండ దీపారాధన, మండపారాధన, విష్ణుతులసీదళార్చన పూజలు చేశారు. భాగవతులు మామిడి రామారావు, రామానుజదాసు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు చాగంటికి ఆహ్వానం

నరసన్నపేట: స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మే 18 నుంచి 27 వరకు వైభవంగా నిర్వహించేందుకు కమిటీ, దేవస్థానం ట్రస్ట్ బోర్డు చర్యలు తీసుకుంది. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు కమిటీ సభ్యులు, అర్చకులు శనివారం ఆహ్వాన పత్రిక అందించారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటానని కోటేశ్వరరావు హామీ ఇచ్చినట్లు అర్చకులు తెలిపారు. అర్చకులు కృష్ణబాబు, కమిటీ సభ్యులు సంతోషి, జగదీష్ బాబు, సుధాకర్ తదితరులు ఉన్నారు.
23ఎన్ఎస్‌పీ02: చాగంటికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న అర్చకులు, కమిటీ సభ్యులు

వైభవంగా శివపార్వతుల కల్యాణం



శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

సారవకోట: మండలంలోని వడ్డినవలస త్రినాథ స్వామి ఆలయంలో శనివారం రాత్రి భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని త్రినాథ స్వాముల వారి తిరువీధి నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం



చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

సారవకోట: మండలంలోని బుడితి, జలుమూరు మండలాల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుడితి గ్రామంలో శనివారం పలువురు విశ్రాంత ఉద్యోగులకు సన్మానించారు. ఈ సందర్భంగా 2004లో ఈ సంఘాన్ని ప్రారంభించిన విశ్రాంత ఉద్యోగులైన ఆనెం అప్పలస్వామి, నిక్కు హరిసత్యం, జిల్లా కార్యవర్గానికి అసోసియేటివ్ అధ్యక్షుడిగా ఆనెం చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా శశిభూషణ పాడి, సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన వాన కనకయ్యలను సత్కరించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు పాటోజు శివాజీ, గుణుపురం రామారావు తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అప్రమత్తం



క్షయపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి సాయిగీత

హిరమండలం: క్షయ వ్యాధి విషయంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి సాయిగీత అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆస్పత్రిలో ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ 2025 నాటికి క్షయ రహిత సమాజానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చిందన్నారు. రెండు వారాలపాటు దగ్గు ఉంటే కచ్చితంగా టీబీ పరీక్ష చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా పాతపట్నం సీహెచ్‌సీ పరిధిలో ఉత్తమ సేవలందించిన ఏఎన్ఎంలు, హెల్త్‌వర్కర్లు, ఆశ కార్యకర్తలను సన్మానించి అవార్డులు అందజేశారు.

పార్టీని బలోపేతం చేస్తాం

పాతపట్నం: వికసిత్ భారత్‌ను గ్రామస్థాయిలో ప్రచారం చేసి, బీజేపీని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తామని ఆ పార్టీ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. అంతరాబ కూడలిలో ఉన్న తన కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇంతవరకు స్వతంత్ర్యంగా అభ్యర్థిగా తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నానని, ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమన్నారు. పార్టీ నాయకులు సలాన శరత్ కుమార్, దుక్క శ్రీకాంత్, అన్నెపు ఉమామహేశ్వరరావు, ప్రసాదరావు, సోమేశ్వరరావు, రాజారావు, షణ్ముఖరావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి



పొందూరు: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పొందూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడంతోనే పేద ప్రజల అభ్యున్నతి సాధ్యమవుతుందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పొందూరు పంచాయతీలోని వివిధ వీధుల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల జీవన ప్రమాణాలను సీఎం జగన్ పెంచారన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనకు అత్యధిక మెజారీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల రామారావు (లక్ష్మణరావు), జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, దువ్వాడ ప్రసాదరావు, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు జైప్రతాప్‌కుమార్, గుడ్ల మోహన్, అనకాపల్లి గోవింద, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంతమంది జతకట్టినా మళ్లీ వైఎస్సార్‌సీపీదే విజయం..

పాతపట్నం: ఎన్ని పార్టీలు జత కట్టినా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని సవరసిద్ధ మనుగు, కొత్త సవరసిద్ధమనుగు, ఎగువ సవర సిద్ధమనుగు గిరిజన గ్రామాల్లో శనివారం ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ ఐదేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు. అబద్ధపు హామీలు, మాయమాటలు చెప్పే టీడీపీ, జనసేన నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పే సమయం దగ్గర పడిందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, సచివాలయ మండల కన్వీనర్ వై.సూర్యం, ఏఎంసీ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు కె.అర్జునుడు, ఎం.తాతయ్య, కార్యదర్శి రాము, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు అప్పన్న, ఎంపీటీసీ సి.హెచ్.సరస్వతి, సర్పంచ్ ఎం.అప్పలనాయుడు, నాయకులు పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: సైలాడలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న చిరంజీవినాగ్



కొత్తూరు: హంస కాలనీ వాసులతో రెడ్డి ఓంశ్రీకృష్ణ, పార్టీ నాయకులు



పాతపట్నం: సవరసిద్ధమనుగులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

కొత్తూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం నియోజవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రెడ్డి శాంతిని, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌లను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి ఓంశ్రీకృష్ణ కోరారు. మండలంలోని హంస గ్రామం, హంస కాలనీలో మేం సిద్ధం – మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, పాగిరి గోపాలు, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, ఏఎంసీ డైరెక్టర్ సారిపల్లి హరి, యర్లంకి ధర్మారావు, జిల్లా ప్రచార కార్యదర్శి పంకజదాస్ నాగేంద్ర, తిర్లింగి కృష్ణమోహన్, పి.నాయుడు, ఎల్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ పాలన

ఆమదాలవలస రూరల్: ప్రజా సంక్షేమానికి కృషి చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని, ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. మండలంలో సైలాడ, కుమ్మరిపేట, దివంజీపేట గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధి చేసిన వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. సర్పంచ్ సైలాడ దాసునాయుడు, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామూర్తి, పార్టీ నాయకులు బొడ్డేపల్లి నిరంజన్, బమ్మిడి అచ్యుతరావు, కూటికుప్పల సన్యాసిరావు, బెండి గాంధీ, గొంటి అనిల్‌కుమార్, గురుగుబెల్లి నీలారావు, తాండ్ర ధనుంజయరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే రేషన్



దేశవానిపేటలో రేషన్ డిపో వద్ద బియ్యం కోసం వేచి ఉన్న కార్డుదారులు (నాడు)



కంబకాయలో బియ్యం పంపిణీ చేస్తున్న వాహన డ్రైవర్ (నేడు)

- కచ్చితమైన తూకంతో నరుకుల సరఫరా
- మోసాలు లేవంటున్న కార్డుదారులు
- ఆనాటి కష్టాలు తీరాయంటున్న లబ్ధిదారులు

నరసన్నపేట: అర్హులందరికీ బియ్యం కార్డులు మంజూరు చేస్తూ వారి కుటుంబాల్లో సంతోషం నింపింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. బియ్యం పంపిణీలో కూడా వినూత్న పద్ధతులు అమలులోనికి తీసుకువచ్చింది. నరసన్నపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 79,046 రేషన్ కార్డులు ఉండగా.. ప్రస్తుతం 52 ప్రత్యేక వాహనాల ద్వారా బియ్యాన్ని ఇంటి వద్దకే పంపిణీ చేస్తోంది. గతంలో బియ్యం తీసుకోవాలంటే నానా అవస్థలు పడేవారు. ఇప్పుడు అనుకూలమైన సమయాల్లో వీధుల్లోకి తీసుకువచ్చి బియ్యం ఇస్తున్నారని కార్డుదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో డిపోల వద్ద పడిగాపులు పడేవారమని.. సీఎం జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరుతాత ఆ బాధలు లేవని అంటున్నారు. బియ్యంతోపాటు పంచదార, కందిపప్పు, ఈ నెల నుంచి చోడి పిండి వంటి సరుకులు పలు గ్రామాల్లో ఇచ్చారని కార్డుదారులు ఆనందం వ్యక్తం చేశారు.

మా వీధిలోనే రేషన్ అందుతుంది



గతంలో రేషన్ బియ్యం ఇడిపించాలంటే ఒక రోజు పని. రోజంతా పడాగాపులు తప్పేవి కావు. అందుతాయో, లేదో కూడా తెలియని పరిస్థితి. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అయ్యాక బియ్యం పంపిణీ బాగుంది. నివసిస్తున్న వీధుల్లోనే వాహనం ద్వారా బియ్యం అందిస్తున్నారు. ప్రధానంగా సరైన తూకంతో ఇస్తున్నారు. అర గంటలోపే బియ్యం, సరుకులు చేతికి అందుతున్నాయి.
– సవర శైలజ, హడ్కో కాలనీ, నరసన్నపేట

కచ్చితమైన తూకం



గతంలో 20 కేజీల బియ్యానికి 17 కేజీలే అందేవి. ఏమంటే అంతే అని డీలర్లు అనేవారు. తలదించుకొని వచ్చేసే వాళ్లం. ఈ బియ్యం పొందాలంటే ఎన్నో ఇబ్బందులు పడేవారం. ఒక్కోసారి రెండు, మూడు రోజులు తిరగాల్సి వచ్చేది. జగనన్న పాలన వచ్చాక రేషన్ బియ్యానికి తిప్పలు తప్పాయి. ఇప్పుడు వీధిలోనికి వచ్చి బియ్యం ఇస్తున్నారు. 20 కేజీలు కచ్చితమైన తూకం వేసి బియ్యం ఇస్తున్నారు. ఈ విధానం బాగుంది.
– పోలవరపు బ్రహ్మ కృష్ణమాచారి, హనుమాన్‌నగర్, నరసన్నపేట

టీడీపీ నమ్మించి మోసం చేసింది

- కార్యకర్తల సమావేశంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే కలమట



మాట్లాడుతున్న టీడీపీ మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ

కొత్తూరు: 'పార్టీ టికెట్ నాకు ఎప్పుడు ఇవ్వలేదో.. అప్పుడే నాకు పార్టీ మీద విశ్వాసం పోయింది. టికెట్ రాకపోయినంత మాత్రాన నేను ఎవరికీ భయపడను. నాకు టికెట్ కేటాయించలేదన్న విషయాన్ని చంద్రబాబు నాయుడు గానీ, రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు గానీ ఎంపీ రామ్మోహన్ నాయుడు గానీ కనీసం ఫోన్ చేసి చెప్పలేదు. నన్ను నమ్మించి మోసం చేశారు.' అంటూ పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మండిపడ్డారు. టీడీపీ టికెట్ నిరాకరించడంతో ఆయన శనివారం కొత్తూరు మండలం మాతలలోని తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమయ్యారు. పాతపట్నంలో ఒక అనామకుడికి టికెట్ ఇచ్చి మన మీద అధిష్టానం రుద్దడం సరికాదన్నారు. పార్టీ నిర్వహించిన శంఖారావం, ప్రజాగళం వంటి సభలకు జనాలను తీసుకువచ్చినప్పుడు చంద్రబాబు మెచ్చుకున్నారని, కానీ టికెట్ మాత్రం ఇవ్వలేదన్నారు. పార్టీ టికెట్ ఇచ్చిన వ్యక్తి ఇక్కడ గెలవలేడని స్పష్టం చేశారు. మళ్లీ కార్యకర్తలతో సమావేశమై తదుపరి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. సమావేశంలో కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు పాత్రకొండ మోహన్ రావుతో పాటు పలు మండలాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



జలుమూరు: పర్లాంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు



పొందూరు: తోలాపిలో కవాతు నిర్వహిస్తున్న ఎస్ఐ రవికుమార్, సిబ్బంది

జలుమూరు: రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఎస్.ఐ కె.మధుసూదన రావు రావు అన్నారు. మండల పరిధిలోని అల్లాడపేట, పర్లాం, రామకృష్ణాపురం, అంధవరం గ్రామాల్లో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పొందూరు: ఎన్నికల సమయంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ వై.రవికుమార్ కోరారు. తోలాపి, బురిడికంచరాం గ్రామాల్లో శనివారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తుగా ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించారు.

భగత్‌సింగ్‌కు నివాళులు



భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓ

పాతపట్నం: స్థానిక ఆల్ ఆంధ్రా రోడ్డులోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి.శ్రీధర్ మాట్లాడుతూ దేశానికి భగత్‌సింగ్ అందించిన సేవలను కొనియాడారు. భగత్ సింగ్ విగ్రహానికి, రాజ్‌గురు, సుఖదేవ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. హెచ్‌ఎం ఎన్.బాలామణి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పి.రామరాజు, ఉపాధ్యాయులు గాయత్రి, శ్యామల, స్వప్న, పుష్పలత, రాజ్యలక్ష్మి, మానసి, లత, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట



విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని కొమ్మువలస గల వెంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహాల ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారు, గరుత్మంతుడు తదితర విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. కొమ్మువలస, గొట్టిపల్లి తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

అన్నసమారాధన



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

ఆమదాలవలస: పట్టణంలోని వీరవెంకట సత్య నారాయణ స్వామి ఆలయ వార్షికోత్సం సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాలకు, పట్టణానికి చెందిన భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

1,400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

- 40 లీటర్ల సారా స్వాధీనం



స్వాధీనం చేసుకున్న సామగ్రితో ఎస్ఈబీ పోలీసులు

మెళియాపుట్టి: పెంగువాడ గిరిజన గ్రామంలో శనివారం సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ శాఖ సిబ్బంది దాడులు నిర్వహించారు. పలాస, టెక్కలి ఎస్ఈబీ అధికారులు దాడులు చేసి 1400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. 40 లీటర్ల సారాను, సారా తయారీ చేసిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో సారా స్థావరాలపై ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నామని టెక్కలి సీఐ తెలిపారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న ఎంపీపీ కర్నేన దీప

బూర్జ: అధికారులు, పాలకుల సమష్టి కృషితోనే మండలాభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ కర్నేన దీప అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రవీంద్రబాబు ఆధ్వర్యంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. శాఖల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరిగిన లబ్ధిని అధికారులు వివరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి తీర్మానాలు చేపట్టలేదు. సమావేశాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, ఎంఈఓ బి.ధనుంజయరావు, ఈఓపీఆర్డీ పి.విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ ఏగు అనురాధ, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్



ఆమదాలవలస: ర్యాలీలో పాల్గొన్న జేసీ నవీన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది



ఆమదాలవలస రూరల్: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వెలుగు సిబ్బంది

ఆమదాలవలస: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమదాలవలస నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్వోలు అందుబాటులో ఉంటారని, ప్రజలు తమ ఓటును పరిశీలించుకోవచ్చన్నారు. ఎన్నికల డీటీ మురళీధర్ నాయక్, ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు మండలాల తహసీల్దార్లు, బీఎల్ఓలు, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది

ఆమదాలవలస రూరల్: ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం ఓటు వజ్రాయుధంలా పనిచేస్తుందని ఏపీఎం పైడి కూర్మారావు అన్నారు. మండల మహిళా సమాఖ్య సభ్యులతో పట్టణంలో ఓటు హక్కు వినియోగంపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఓటును నిజాయితీగా వినియోగించుకోవాలని సూచించారు. వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బూర్జ: మండలంలోని 8 పోలింగ్ కేంద్రాలను ఆర్ఓ, శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ పరిశీలించారు. పాలవలస, లక్కుపురం, తుడ్డలి, డొంకలపర్త, కిలంత్ర, జీ.బీ పురం అల్లెనతోపాటు పలు గ్రామాల్లో శనివారం పర్యటించారు. ఓటు వేసేందుకు వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఏఆర్ఓ, తహసీల్దార్ ఎస్.వి అంబేడ్కర్, సెక్షన్ ఆఫీసర్ ఏఓ వి.రాజేశ్వరరావు, వీఆర్వో వంజరాపు రమేష్ కుమార్ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పొందూరు: రాపాక చెక్ పోస్టును పరిశీలిస్తున్న జేసీ నవీన్

చెక్ పోస్టు పరిశీలన..

పొందూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పొందూరు మండలంలోని రాపాక వద్ద చెక్‌పోస్టును శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ పరిశీలించారు. వాహనదారులు, ప్రజలు, నాయకులు ఎన్నికల నిబంధనలు పాటించాలని జేసీ సూచించారు. రాపాక, బురిడికంచరాం గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను, సచివాలయాలను, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఎంపీడీఓ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రీ స్కూల్ నిర్వహణ పక్కాగా చేపట్టాలి



మెళియాపుట్టి: నాయుడుపోలూరు అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న పీడీ శాంతిశ్రీ

- ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ



పాతపట్నం: కాగువాడ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న పీడీ శాంతిశ్రీ

సారవకోట: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ నిర్వహణ పక్కాగా చేపట్టాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శాంతిశ్రీ అన్నారు. మండలంలోని సింగంవలస, కురిడింగి అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం తనిఖీ చేశారు. ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ నిర్వహణ పక్కాగా చేపట్టాలని, పీపీ1, పీపీ2 పుస్తకాలు, ప్రతీరోజు ఆన్‌లైన్లో వస్తున్న ప్రీ స్కూల్ పాఠ్యాంశాలు బోధించాలన్నారు. కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున్న పాల ప్యాకెట్లు, గుడ్లుపై నాయకుల ఫొటోలు కనిపించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

మెళియాపుట్టిలో..

మెళియాపుట్టి: అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతోపాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాలు పారదర్శకంగా అందాలని జిల్లా ఐసీడీఎస్ పథక సంచాలకులు శాంతిశ్రీ అన్నారు. మండలంలోని నందవ, నాయుడుపోలూరు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం పరిశీలించారు. పిల్లల హాజరు, మెనూ అమలు తీరు, స్టాక్ ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. నాయుడు పోలూరులో పోషణ ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. పాతపట్నం సీడీపీఓ విమలారాణి, సూపర్‌వైజర్ అమరావతి, పలువురు చిన్నారులు, బాలింతలు పాల్గొన్నారు.

పాతపట్నంలో..

పాతపట్నం: మండలంలోని కాగువాడ గ్రామంలోని వస్త్రపురి కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) బి.శాంతిశ్రీ శనివారం తనిఖీ చేశారు. బాలింతలు, గర్భిణులకు సరుకులు సక్రమంగా అందుతున్నాయా. లేదా అని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనాలను పరిశీలించారు. పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. పీఓ విమలరాణి, సూపర్‌వైజర్ ప్రియంవద పాల్గొన్నారు.